....: కథా సంగ్రహం :....

సమాజం స్త్రీ జాతికి కొన్ని హద్దులు ఏర్పరచి, అవి దాటరాదని "లక్ష్మణరేఖ" గీసింది. ఆ రేఖ దాటి వెళ్ళిన ప్రతి స్త్రీ జీవితాంతం కన్నీటితో పరిహారం చెల్లించక తప్పదు.

జడ్జి రాజశేఖరంగారికి కవిత, ఊర్మిళ అనే యిద్దరు కుమార్తెలు - ఆయనకు ఇద్దరూ రెండు కళ్ళు, భార్య పోయినా రాజశేఖరంగారు యిద్దర్నీ కళ్ళల్లో పెట్టుకుని పెంచి కాలేజీలో చదివిస్తున్నాడు. కవిత అధునాతన భావాలు కలది, ఊర్మిళ సనాతన భావాలు కలది. కవిత రమేష్ అనే అతన్ని ప్రేమించింది. పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకుంది. అందుకనే తన పుట్టినరోజు పండుగకు రమ్మంది. అతను రాలేకపోయినందుకు ఫోన్ చేస్తుండగా జడ్జిగారు ఆమె ప్రేమ కధ పసికట్టి మందలించడానికి ప్రయత్నించాడు. ఆమె ససేమిరా అని రమేష్ నే పెళ్ళాడతానంది. జడ్జిగారు చేసేది లేక, సరే అతనితో నేను మాట్లాడతాను ఇంటికి పిలవమంటాడు కవితతో.

ఆరోజు కూడా రమేష్ రాలేదు. జడ్జిగారు యిక లాభంలేదని గోపాలరావుకొడుకు మోహన్ కిచ్చి పెండ్లి నిశ్చయించాడు. పురోహితుడు మంత్రం చదువుతున్నాడు మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నాయి. బంధు వర్గమంతా హాజరయ్యారు.

పెండ్లి పీటల మీదకు రావడానికి తుది మెరుగులు దిద్దుకుంటున్న కవితకు, అద్దంలో రమేష్ చేతికి కట్టుతో ప్రత్యక్షమయి తాను ఏక్సిడెంటుకు గురయినానని ఇప్పుడే హాస్పటల్ నుండి సరాసరి వస్తున్నానని చెబుతాడు. కవిత యిప్పటికి అంతా విషమించింది అని చెబుతుంది. విషమించిన జీవితానికి విషమే శరణ్యమని తాను విషం త్రాగబోగా కవిత అతన్ని వారించి అతనితో లేచి వెళ్ళిపోయింది. ఈ విషయం తెలిసిన జడ్జిగారు ఆత్మహత్య చేసుకోబోగా చిన్న కూతురు ఊర్మిళ వచ్చి వారించి, మోహన్ని నేను వివాహం చేసుకుంటానని తండ్రి పరువు కాపాడి, తాను వివాహం చేసుకుంటుంది. అతనితో కాపురం చేస్తూవుంటుంది.



ఏ.వి.కె. ప్రొడక్షన్స్
లక్ష్మణరేఖ
నిర్మాతలు: పి.యం.షణ్ముగం & ఏ.వి.కృష్ణారావు
దర్శకత్వం:
ఎన్.గోపాలకృష్ణ B.Sc.,
నిర్వహణ:
ఎమ్.వెంకటరత్నం
సంగీతం:
సత్యం
ఆంధ్ర: తారకరామ సీడెడ్: నవభారత్ నైజాం: శ్రీ తారకరామా

మద్రాసులో మా అత్తయ్యవుందని కవితను తీసుకు పోయి, మంజువాణి ఇంట్లో వదిలేసి పెళ్ళిప్రయత్నాలు చేసివస్తానని మంజువాణివద్దనుంది పదివేలు రూపాయలు పట్టుకొని వెళతాడు.

అతను ఎంతకీ రాకపోగా మంజువాణి ద్వారా తాను 10 వేలకు అమ్ముడు పోయినట్లు తెలుసుకుని కుమిలిపోతుంది కవిత. రమేష్ తన జీవితాన్ని నాశనం చేసినందుకు అతనిమీద కసితీర్చుకోడానికి నిర్ణయించుకుని - అతని రాకకోసం నిరీక్షించడానికి అదివేశ్య కొంపని తెలిసికూడా నాట్యకత్తెగా వుంటుంది.

రమేష్, మోహన్‌కు పరిచయమయాడు. యింటికి వచ్చి ఆ యింట్లో మోహన్, ఊర్మిళకు మనస్పర్ధలు కలిగిస్తాడు. మోహన్ భార్యపై అపోహపడి ఇంట్లోంచి వెళ్ళిపోతాడు. యీ విషయం తెలిసి రాజశేఖరం బా పడి ఊర్మిళను యింటికి రమ్మన్నా - ఆమె నిరాకరించింది.

తన జీవితాన్ని నాశనం చేసింది చాలక, రమేష్ తన చెల్లెలి సంసారంలో చిచ్చుపెట్టాడని తెలిసి కవిత - ఉగ్రరూపందాల్చింది. జీవితంలో మోసపోయిన స్త్రీ ఉగ్రరూపందాల్చితే ఆదిపరాశక్తికి ఏంతీసిపోతుంది - కవిత రమేష్‌కి ఏవిధంగా బుద్ధిచెప్పి అతనిమీద పగ ఎలా తీర్చుకుంది - మోహన్ ఎలా నిజం తెలుసుకున్నాడు ? కవిత - ఊర్మిళకాపురం ఎలా చక్కదిద్ది చివరకు తానేమయింది ?

వెండితెరపైచూసి ఆనందించండి.

పాటలు

పాట 1

రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రమణ్యం.

పల్లవి: ఆమె. ఒకమాట ఒకేమాట
వలచే రెండు హృదయాలా
ఒదిగే తీయని కౌగిలిలో
ఒకటై ఉన్న చోట ॥ఒక॥

చ. 1 ఆమె : ప్రతి నిమిషం జతగా నే ఉండాలనీ
బ్రతుకంతా మధురిమలే నిండాలనీ
చిలిపిగవీచే చిరుగాలి నా
చెవిలో అన్న వేళ ॥ఒక॥

చ.2 అతడు : అరవిరిచే తొలివయసే నీదేనని
అది చిలికే అనుభవమే నాదేనని
కలువలరేకుల తలదన్నే నీ
కనులే అన్న వేళ ॥ఒక॥

చ. 3 ఆమె : ఊహలలో ఊపిరిలో ఉన్నావని
నావలపూ నావరమూ నీవేననీ
మల్లెలపైన బాసచేసి నా
మనసే అన్న వేళ ॥ఒక॥

పాట 2

రచన : సముద్రాల

పాడినవారు : ఎస్. జానకి

పల్లవి : నాడు లక్ష్మణరేఖ దాటిన ఫలితమే
నేడు నేనూ అనుభవించే నరకమూ ॥నాడు॥

చరణం 1 కన్న తండ్రిని కాదనీ నే కదలివచ్చిన ఫలమిది
కన్నుకానక వలచినందుకు తగిన శిక్షే నాకిదీ ॥నాడు॥

చరణం 2: ఎండమావిని ఏరని భ్రమియించి ముందుకుసాగితే
ఏటికీ ఎదురీదితే నాలాంటి కన్నెల కీగతే ॥నాడు॥

పాట 3

రచన : కొసరాజు   పాడినవారు : ఎస్. జానకి

సాకీ : నీపైన నాకెంతో మనసుందిరా !
నీవు రాకున్న నేను ఏమౌదునోరా !

పల్లవి : నీదాననురా నీ నీడనురా !
నారాజా నీవెకావాలిరా !

అనుపల్లవి : నీకోసం వేచి ఉన్నారా !
ఏమైనా నిన్ను వదలనురా ! ॥నీ॥

చరణం 1 : విరిసినపుడే కన్నెగులాబి
వాసనచూడాలిరా
వేడిలోనే తీపిజిలేబీ
రుచిని చూడాలిరా
మనసు నీకుంటే మగసిరేవుంటే
మరులు తీరేనురా ! ॥నీ॥

చరణం 2 : కన్నులు కలిపే చిన్నదివుంటే
ఎందుకురా "షరాబు"
విరహము రేపే వెచ్చని వెన్నెల
కురిసెనురా దొరబాబు
ఇంకజాగేల లేచిరావేల
ఈరేయి నీదేనురా ॥నీ॥

పాట 4

రచన : ఆరుద్ర   పాడినవారు : ఎస్. జానకి, ఎస్. పి. బాలసుబ్రమణ్యం.

పల్లవి : నీసంగతి నాకు తెలుసు
నీకివ్వనురా నా మనసు
ఒద్దంటున్నా ముద్దిమ్మంటే
నీకూ నాకూ తిరకాసు ॥నీ॥

చరణం 1 : ఊపేసే అందాలు చూపించితే
ఎటువంటి మొనగాడు బలాదూరురా
మిసమిసలాడేటి గుసగుసలాడేటి
సొగసులు నావేనురా
వన్నెలు చూశావు కన్నెవేశావు
కానీ కానురా ॥నీ॥

చరణం 2 : నీలోన సరదాలు పొంగుతున్నవి
నాలేత పరువాలు లొంగనన్నవి
మగసిరి బడాయి గడసరిలడాయి
నువ్వో రంగేళివా !
మస్కా కొట్టొద్దు చిట్కా లేయొద్దు
నేనూ కిల్లాడిరా ॥నీ॥

పాట 5

రచన : ఆచార్య ఆత్రేయ   పాడినవారు : పి. సుశీల

కవిత : అందరి రాతలు రాసేది ఆ దేవుడు
ఆడదాని రాత రాసేది మగవాడు ॥అందరి॥
పువ్వులై పుట్టాను నవ్వుతు పెరిగాను
తేటి వచ్చింది పాట పాడింది
తేనియ తాగింది తెల్లవారింది
అప్పుడు తెలిసింది
ఏమని .... ?
నే కొల్లబోయానని తా వెళ్ళిపోయిందని

ఊర్మిళ : అందరి రాతలు రాసేది ఆ దేవుడు
ఆడదాని రాత రాసేది మగవాడు
పువ్వులున్నవి కొల్లబోవుటకా
తేటికి రెక్కలున్నది ఎగిరివెళ్ళుటకా
కన్నులున్నవి కన్నీటికా
కట్టిన తాళివున్నది ఎగతాళికా

కవిత : రసికులు వస్తారు ధనికులు వస్తారు
రాత్రి మసకలో సొగసును కొంటారు
పగలు కాగానే మనసును చూస్తారు
అప్పుడంటారు....
ఏమని... ?
మనసుంటె మా కొద్దని
అది మగవాళ్ళ సరిహద్దని ॥అందరి॥

తారాగణం

గుమ్మడి, చంద్రమోహన్, మురళీమోహన్,

అల్లు రామలింగయ్య, కె. వి. చలం,

రామదాసు, వెంక్కిలినేని, వై. వి. రాజు,

జయసుధ, సుమ, గిరిజ, ఛాయాదేవి, సుధ,

మరియు

బి. యల్. యస్. ఆచారి, జి. యస్. స్వామి,

పుల్లయ్య, (టి. కె.) కోళ్ళ సత్యం, మోదుకూరి

సత్యం, సత్తిబాబు, హరనాథ్, ఏచూరి, వీరయ్య,

మీనాక్షి, కల్పన, శ్రీలత, జ్యోతిలక్ష్మి.

నిర్మాతలు :

పి. యం. షణ్ముగం,

ఎ. వి. కృష్ణారావు.

దర్శకత్వం :

ఎస్. గోపాలకృష్ణ, B. Sc.,

సంగీతం : సత్యం

ఆంధ్ర లీజ్‌రైట్సు : భాస్కర మోటార్ ట్రేడింగ్ అండ్ ఫైనాన్సు కార్పొరేషన్, కాకినాడ.

పంపిణీదారులు :

ఆంధ్ర : తారకరామ

నైజామ్ : శ్రీ తారకరామ

సీడెడ్ : నవభారత్

సాంకేతిక నిపుణులు

కథ : సి. యం. త్రివేది
మాటలు : సముద్రాల జూనియర్
పాటలు : ఆచార్య ఆత్రేయ, సముద్రాల, నారాయణరెడ్డి, కొసరాజు, ఆరుద్ర.
దుస్తులు : కామేశ్వరరావు
కళ : ఎ. శాఫర్
కూర్పు : కందస్వామి
నృత్యాలు : పసుమర్తి, రాజు, శేషు, సుందరం, సీను.
మేకప్ : అర్జునరావు, మాధవరావు, సుబ్బయ్య.

స్టంట్సు : జూడోరత్నం
లేబరేటరీ : విజయ, వాహిని
స్టుడియోలు : వాహినీ, ప్రసాద్, అరుణాచలం.
ప్రొడక్షన్ కంట్రోలర్ : యం. వెంకటరత్నం
కెమెరా : ఆర్. మధుసూధన్
సంగీత దర్శకత్వం : సత్యం
దర్శకత్వం : ఎస్. గోపాలకృష్ణ
పబ్లిసిటీ కన్సల్టెంట్స్, అడ్వర్టైజర్స్ : తారకరామ, విజయవాడ.

శ్రీ రామకృష్ణా, విజయవాడ-3.